1st Year
Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 112
మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తాం: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

త్వరగా శాంతినెలకొనేలా చేసేందుకు కృషి చేస్తామన్న పుతిన్

ప్రజలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చీకి హామీ

రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్ విదేశాంగ మంత్రి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 27)

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. పశ్చిమాసియాలో తమకు సాధ్యమైనంత వరకు శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తామని అన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియా ప్రాంతంలో త్వరగా శాంతి నెలకొనేలా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఈ ప్రాంత ప్రజలందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చీతో పుతిన్ చెప్పినట్లు రష్యా ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరాఘ్చీ రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఇరాన్ మధ్య సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు. ఇవి మరింతగా బలోపేతమవుతున్నట్లు పేర్కొన్నారు.

**చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణం**

పుతిన్‌తో వేదిక పంచుకోవడానికి ముందు అరాఘ్చీ మాట్లాడారు. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, యుద్ధం ముగింపునకు చర్చలు విఫలమవ్వడానికి అమెరికాయే కారణమని ఆరోపించారు. కాగా, ఇస్లామాబాద్ వేదికగా అమెరికాతో నేరుగా చర్చలు జరపడానికి ఇష్టపడని ఇరాన్, ప్రతినిధుల బృందం, తమ డిమాండ్లను పాకిస్థాన్ అధికారులకు అందజేసి అక్కడి నుంచి వెనక్కి తిరిగింది.

## బాధ ఎక్కువ ఉన్నా.. బయటపడని అమెరికా..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 27)

అమెరికా-ఇరాన్ యుద్ధంలో ప్రస్తుతానికి కాల్పుల విరమణ కొనసాగుతోంది. యుద్ధం ఆగుతుందా..? చర్చలు జరుగుతాయా..? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం ఇంకా దొరకడం లేదు. ఈ యుద్ధంలో



ఇరాన్‌ను సైనికంగా దెబ్బతీశామని, వారు ఒప్పందానికి రావాల్సిన పరిస్థితి కల్పించామని అగ్రరాజ్యం చెప్తోంది. అయితే ఇరాన్ కూడా మిలిటరీ శక్తి అయిన యూఎస్‌ను గట్టిగా దెబ్బకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. బయటకు చెప్తున్న దానికంటే నష్ట తీవ్రత ఎక్కువగానే ఉందని పేర్కొన్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ పై దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. వాటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ విరుచుకుపడింది. అక్కడ ఉన్న ▶మిగతా 2లో

## భాజపాలో ఆప్ ఎంపీల విలీనానికి గ్రీన్ సిగ్నల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

రాజ్యసభలో భాజపాలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ పరిణామంతో రాజ్యసభలో భాజపా బలం 113కు చేరింది. మరోవైపు ఆప్ బలం మూడుకు పడిపోయింది. రాఘవ్ చడాఢ, హర్భజన్ సింగ్, స్వాతి మాలీవాల్



సహా ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు ఇటీవల ఒకేసారి భాజపాలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే. వారంతా ప్రస్తుతం భాజపాలో విలీనమయ్యారు. విలీనం తర్వాత తమను భాజపా ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ ఈ ఏడుగురు ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం ▶మిగతా 2లో

## పెట్రోల్, డిజీల్ కొరతపై చంద్రబాబు నిరంతర పర్యవేక్షణ...

ఏపీలో మెరుగుపడుతున్న పరిస్థితులు

ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో అధికారుల వరుస సమావేశాలు

క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సీఎంకు నివేదించిన అధికారులు

11,909 కిలోలీటర్ల పెట్రోల్, 19,707 కిలోలీటర్ల డీజిల్ సరఫరా చేసిన ఆయిల్ కంపెనీలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)




రాష్ట్రంలో ఏర్పడిన పెట్రోల్, డీజిల్ కొరతపై నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి, విశాఖకు బయలుదేరే ముందు మరోసారి పరిస్థితిపై సమీక్షించారు.అలాగే విశాఖ నుంచి మరోసారి టెలికాన్ఫరెన్స్ చేపట్టారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్య సాధారణస్థితికి చేరుకునేంత వరకు ఎవ్వరూ విశ్రమించవద్దని, ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఆయిల్ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతూ, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు. సోమవారం మొత్తంగా 2,679 లోడ్లను రాష్ట్రంలోని వివిధ పెట్రోల్ బంకులకు పంపాలని ప్రణాళికలు సిద్దం చేస్తే వాటిల్లో 2,079 లోడ్లు ఇప్పటికే బయలుదేరాయని, ▶మిగతా 2లో

## నాలాంటి వాళ్లకు ఇదొక ఎమోషన్

ఆంధ్రా యూనివర్సిటీ ఒక సంస్థ మాత్రమే కాదు.. ఒక ఎమోషన్ అన్న మంత్రి నారా లోకేష్

దేశంలోనే ఏయూకు ఓవరాల్‌గా 3వ ర్యాంక్ సాధించడమే లక్ష్యం

ఏడాదిలోగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్‌లో మార్పులు తెస్తామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదని, తన లాంటి వారికి అదొక ఎమోషన్ అని, ఇది ఆంధ్రప్రదేశ్‌కే కాక యావత్ భారతదేశానికే గర్వకారణమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అత్యంత వైభవంగా జరిగిన విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలో ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ▶మిగతా 2లో

## జనగణనలో పౌరులంతా పాల్గొనాలి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 27)

జన గణన ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, ఇందులో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యతని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. జనగణన-2027 సందర్భంగా ఇచ్చే సమాచారం సురక్షితంగా, డిజిటల్ రూపంలో ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని ఆదివారం మాట్లాడారు.



తమిళనాడులోని కల్పక్కం ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ' సాధించడాన్ని చరిత్రాత్మక మైలురాయిగా ప్రధాని అభివర్ణించారు. అణు శాస్త్రవేత్తల ప్రతిభను ప్రశంసించారు. దేశ పౌర అణు కార్యక్రమం పురోగతి సాధిస్తోందని, ఇది దేశ నిర్మాణంలో కీలక పాత్ర వహించనుందని చెప్పారు.

పవన శక్తి ఉత్పత్తిలో దేశం మరో మైలురాయి దాటిందని మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలో భారత్ ఉత్పత్తి సామర్థ్యం 56 గిగావాట్లను దాటిందని చెప్పారు. ▶మిగతా 2లో

## విజయం కన్నా ఓటమే గొప్ప పాఠం నేర్పుతుంది

ఏయూ శతాబ్ది వేడుకల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

విజయం సాధించాలంటే ముందు మన అంతర్గత ఒత్తిడిని జయించాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో



ఉండే అంతర్గత ఒత్తిడిని అధిగమించగలిగితేనే ఏ రంగంలోనైనా రాణించగలమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఉదాహరణగా చూపుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"క్రికెట్ దేవుడిగా పిలిచే సచిన్ టెండూల్కర్ కూడా తన 100వ సెంచరీ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. ▶మిగతా 2లో

## ఏయూ మహా శతాబ్ది ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు ఛమక్కులు, చమత్కారాలు

మన మూలాలను, మాతృభాషను ఎన్నటికీ మరువవద్దని విద్యార్థులకు హితవు

పాశ్చాత్య ఆహార సంస్కృతి, పేర్లను కుదించి పిలవడంపై తనదైన శైలిలో విమర్శ

ఇష్టపడిన పనిని కష్టపడి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరవచ్చని ఉద్బోధ

క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి యువతకు అత్యవసరమని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తనదైన శైలిలో ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. పూర్వ విద్యార్థిగా తాను చదువుకున్న విశ్వవిద్యాలయం వేదికపై నిలబడి ప్రసంగిస్తున్నందుకు తన మనసు భావోద్వేగంతో నిండిపోయిందని చెబుతూ, యువతకు దిశానిర్దేశం చేశారు. మారుతున్న కాలంలో యువత అనుసరించాల్సిన జీవన విధానం, దేశభక్తి, మాతృభాషాభిమానం వంటి అంశాలపై ఆయన చేసిన ప్రసంగం ఆలోచింపజేసింది.

▶మిగతా 2లో

## యోగా చేస్తే జగన్ కు మానసిక బాధ తగ్గుతుంది మంత్రి వాసంశెట్టి సెటైర్లు!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న కొత్త పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధిని చూసి వైసీపీ అధినేత జగన్ తట్టుకోలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు జరిగిన 'చీకటి పాలన'ను ప్రజలు తిరస్కరించి, వారిని 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ తీరు మారలేదని ఆయన విమర్శించారు.ఏపీకి రాజధాని లేకుండా చేయడంతో పాటు, అన్ని రంగాలను ▶మిగతా 2లో

## ఇంధన కొరత కృత్రిమం.. దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్

ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత కృత్రిమమేనన్న జగన్

కూటమి నేతలు, డీలర్లు కుమ్మక్కై దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపణ

ధరల పెంపును ఆశించి డీలర్లు బ్లాక్ చేస్తున్నారని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 27)

రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని అనుకూలంగా మార్చుకుని దోచుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్ విషయంలోనూ అదే జరుగుతోందని విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయనే అంచనాలతో డీలర్లు ఉద్దేశపూర్వకంగా నిల్వలను బ్లాక్ చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ దోపిడీ పర్వంలో వారితో కూటమి నాయకులు జతకట్టి, లబ్ధి పొందేందుకు ▶మిగతా 2లో

## ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు తమ వంతుగా బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా బాధ్యతతో అధికారులు పనిచేయాలన్నారు. వచ్చిన అర్జీలు సత్వరం పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 263 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సత్య సాయి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 27)

బ్రహ్మం గారి మఠంలో శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితులు కడప జిల్లా ఆధ్వర్యంలో జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. దాదాపు పదివేల మందికిలి పైగా ప్యూర్ మజ్జిగ ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 వరకు అందజేశారు. 20 మంది పురుష సేవాదళ్, 5 గురు మహిళ సేవాదళ్, 15 మంది హై స్కూల్ స్టూడెంట్స్ & 12 మంది టీచర్లు మొత్తం 50 మందికి పైగా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## బాధ ఎక్కువ ఉన్నా.. బయటపడని అమెరికా..

అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కమాండ్ సెంటర్లు, నిల్వ కేంద్రాలు, విమానాలు ఉంచే ప్రాంతాలు, రన్‌వేలు, రాడార్ వ్యవస్థలపై దాడులు చేసింది. సైనిక కదలికలు, నిఘాకు వాడే వ్యవస్థలను దెబ్బకొట్టింది. యూఎస్ వద్ద అధునాతన గగనతల రక్షణ వ్యవస్థలున్నప్పటికీ.. ఇరాన్ తన పాత ఎఫ్-5 యుద్ధ విమానాన్ని వాడి దాడి చేయడంతో యూఎస్ ఖంగుతింది.

ఇరాన్ దాడుల్లో జరిగిన నష్టానికి సంబంధించి కచ్చితమైన లెక్కలను అమెరికా ఇప్పటివరకు బయట పెట్టలేదు. ఈ విషయంలో ట్రంప్ యంత్రాంగం పారదర్శకంగా లేకపోవడంపై కొందరు సొంత పార్టీ నేతలే ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కొన్ని వారాలుగా ఆ వివరాలు ఇవ్వాలని అడుగుతున్నా.. పూర్తి వివరాలు మాత్రం బయటకు రావడం లేదంటున్నారు. మరోవైపు.. యుద్ధం నేపథ్యంలో 200 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.18 లక్షల కోట్లు) పైగా నిధులు ఇవ్వాలని అమెరికా పార్లమెంట్‌ను పెంటగాన్ కోరినట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి.ఇక, ఘర్షణలు ప్రారంభమైన మొదటివారంలోనే అమెరికా 11 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసింది. ఈ వార్ ప్రారంభం కావడానికి ముందు ట్రంప్ 1.5 ట్రిలియన్ డాలర్ల డిఫెన్స్ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆ మొత్తం క్రితం ఏడాదితో పోలిస్తే 50శాతం ఎక్కువ కావడం గమనార్హం. ఘర్షణలు కొనసాగించడానికి పెట్టే ఖర్చు ఒకవైపు అయితే.. దెబ్బతిన్న వాటిని బాగు చేయడానికి కొన్ని బిలియన్ల డాలర్ల మేర అవసరం కానుందని అంచనా. ఈ బాధ ఎక్కువగా ఉన్నా.. దానిని బయటకు చెప్పలేని పరిస్థితిలో అమెరికా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## భాజపాలో ఆప్ ఎంపీల విలీనానికి గ్రీన్ సిగ్నల్

సమర్పించగా.. తాజాగా దానిని ఆయన ఆమోదించారు. రాజ్యసభ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ ఏడుగురు ఎంపీలు ఇప్పుడు భాజపా సభ్యుల జాబితాలో ఉన్నారు. కాగా పార్టీ మారిన ఈ ఏడుగురు ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించింది.కొన్నేళ్లుగా ఆప్ దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోందని అందులో నుంచి బయటకు వచ్చిన ఎంపీలు పేర్కొన్నారు. అందులో ఉంటే సరైన పార్టీలో ఉన్న భావన తమలో లేకపోవడంతోనే ఆప్‌నకు దూరమై, ప్రజలకు దగ్గరవుతున్నామని అన్నారు. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాజ్యసభలో ఆప్‌నకు చెందిన మూడింట రెండొంతుల మంది సభ్యులమైన తాము భాజపాలో విలీనం కావాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

## నాలాంటి వాళ్లకు ఇదొక ఎమోషన్

ముఖ్య అతిథిగా హాజరైన ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో లోకేష్ కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. “శతాబ్ద కాలంగా విజ్ఞాన కాంతులు పంచుతున్న ఏయూ గొప్పదనాన్ని జరుపుకోవడం గర్వంగా ఉంది. 2014లో రాష్ట్రం విడిపోయినప్పుడు రాజధాని, సచివాలయం, కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం. కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేశారు. ఆనాడు మనకున్నవి రెండే ఆస్తులు. ఒకటి ఆంధ్రా యూనివర్సిటీ, రెండు మన బ్రాండ్ సీబీఎన్. రాష్ట్ర విభజన తర్వాత మొదటి కేబినెట్ సమావేశం పెట్టుకోవడానికి కూడా చోటులేని పరిస్థితుల్లో ఏయూనే మాకు ఆశ్రయమిచ్చింది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలి అసెంబ్లీ సమావేశాలు కూడా ఇక్కడే జరిగాయి. ఇది ఏయూ చరిత్రలో మరువలేని ఘట్టం” అని గుర్తుచేశారు.

### భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన ప్రకటన

విద్యార్థులను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ.. “నేను స్టాన్‌ఫోర్డ్, కార్నెగీ మెలన్ వంటి విశ్వవిద్యాలయాల్లో చదివినప్పటికీ, ఈరోజు మిమ్మల్ని చూసి అసూయ పడుతున్నాను. ఏయూలో చదివి ఉంటే బాగుండేదనిపిస్తోంది. మీ జోష్ చూశాక మీ కోసం మరింత కష్టపడాలనే తపన పెరుగుతోంది” అని అన్నారు. ఎంతోమంది మహానుభావుల త్యాగాలతో, దార్శనికుల కృషితో ఏయూ ఉన్నత శిఖరాలను అధిరోహించిందని, సీఆర్ రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి వారి సేవలను కొనియాడారు. ప్రస్తుతం ఏయూ.. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 4వ స్థానంలో ఉందని, అయితే ఇది తనకు సంతృప్తినివ్వడం లేదని స్పష్టం చేశారు. “ఆంధ్ర విశ్వవిద్యాలయం దేశంలోనే ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానం, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లో నిలిచినప్పుడే విద్యాశాఖ మంత్రిగా నాకు సంతృప్తి. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ కృషి చేయాలి” అని దిశానిర్దేశం చేశారు.

### అమీర్ పేటలో నాలుగు నెలలు చాలు!

పరిశ్రమలకు, విద్యకు మధ్య ఉన్న అంతరాన్ని (స్కిల్ గ్యాప్) తొలగించాల్సిన అవసరం ఉందని లోకేష్ నొక్కి చెప్పారు. “నాలుగేళ్ల ఇంజనీరింగ్ చేసినా ఉద్యోగం సంపాదించలేని పరిస్థితి ఉండగా, అమీర్‌పేట్‌లో నాలుగు నెలల కోర్సుతో జాబ్ కొడుతున్నారు. ఈ స్కిల్ గ్యాప్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు పరిశ్రమలతో అనుసంధానం తప్పనిసరి. విద్యార్థులు ఏడాది పాటు ఫీల్డ్‌లో పనిచేసేలా విధానాలు తీసుకొస్తాం” అని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏడాదిలోగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని ప్రకటించారు.

ఈ వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, భారతరత్న సచిన్ టెండూల్కర్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, పారిశ్రామికవేత్తలు గ్రంథి మల్లికార్జునరావు, బీవీఆర్ మోహన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## జనగణనలో పౌరులంతా పాల్గొనాలి

పవన శక్తి ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వెల్లడించారు.డైరీ రంగం పెద్ద ఎత్తున మార్పులకు లోనవుతోందని, భారత సంప్రదాయ రుచులకు ఈ రంగం కొత్త గుర్తింపును తీసుకొస్తోందని పేర్కొన్నారు. ఈశాన్య భారతంలోని కళాకారులను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ అక్కడి వెదురు వస్తువులను కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు.

## విజయం కన్నా ఓటమే గొప్ప పాఠం నేర్పుతుంది

ఆ సమయంలో ఆయన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కానీ, ఓపికతో, పట్టుదలతో ఆ ఒత్తిడిని జయించి తన లక్ష్యాన్ని సాధించారు. జీవితంలో గెలుపోటములు సహజం. నిజానికి విజయం కంటే ఓటములే మనకు ఎక్కువ గుణపాఠాలు నేర్పుతాయి. కాబట్టి ఓటమికి భయపడకుండా, మరింత ధైర్యంతో ముందుకు సాగాలి” అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల చరిత్రను, దేశానికి అందించిన సేవలను ఉపరాష్ట్రపతి కొనియాడారు. ఈ విశ్వవిద్యాలయం వందేళ్లుగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందని, ఎందరో మేధావులను దేశానికి అందించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ఈ యూనివర్సిటీ రెండో ఉపకులపతిగా పనిచేసి, ఆ తర్వాత భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మేధోసంపత్తిని, నైతిక స్పష్టతను స్మరించుకున్నారు. విద్య ద్వారా మేధస్సుతో పాటు వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించాలన్న ఆయన ఆశయం నేటికీ ఆదర్శనీయమన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి ఎందరో ప్రముఖులు ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు కావడం గర్వకారణమన్నారు. శాంతిస్వరూప్ భట్నాగర్, పద్మవిభూషణ్, పద్మశ్రీ వంటి ఎన్నో పురస్కారాలు పొందిన మేధావులను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంపై కూడా ఉపరాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, ఆంధ్రప్రదేశ్ సామర్థ్యంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినప్పుడు తాను రాజ్యసభకు అధ్యక్షత వహించానని, ఆ క్షణంలో ఏపీ ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూశానని గుర్తు చేసుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న “వికసిత భారత్” నిర్మాణానికి “వికసిత ఆంధ్రప్రదేశ్” దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిభను సరైన మార్గంలో ఉపయోగిస్తేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. భవిష్యత్తులో ఆంధ్రా యూనివర్సిటీ జాతీయంగానే కాకుండా, అంతర్జాతీయ పటంలోనూ ఒక అగ్రగామి విశ్వవిద్యాలయంగా వెలుగొందాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## యోగా చేస్తే జగన్ కు మానసిక బాధ తగ్గుతుంది: మంత్రి వాసంశెట్టి సెటైర్లు!

నాశనం చేసిన ఏకైక వ్యక్తి జగన్ అని, ఆ ‘క్రెడిట్’ ఆయనకే దక్కుతుందని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ అనుసరించిన వేధింపుల విధానం వల్ల సుమారు 40కి పైగా ప్రముఖ కంపెనీలు రాష్ట్రాన్ని వదిలి పారిపోయాయని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని, ఆయనో ‘క్రెడిట్ చోర్’ అని ధ్వజమెత్తారు. తన మానసిక ఆందోళనను, బాధను తగ్గించుకోవడానికి జగన్ యోగా వంటి కార్యక్రమాలు చేయాలని, అప్పుడు ఆయనకు నిజాలు మాట్లాడే శక్తి వస్తుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఇంధన కొరత కృత్రిమం.. దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్

సిద్ధమయ్యారని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ఎలాంటి కొరత లేనప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, ఇది పూర్తిగా మానవ సృష్ట సంక్షోభమని జగన్ స్పష్టం చేశారు.ఈ కృత్రిమ కొరత కారణంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రబీ పంటల కోతల సమయం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని అన్నారు. పంట నూర్పిడి యంత్రాలకు రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం కాగా, సరఫరా నిలిచిపోవడంతో యంత్రాలు పొలాల్లోనే ఆగిపోతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు కోలుకోలేని నష్టాలను చవిచూస్తున్నారని వివరించారు. అలాగే, ఆక్వా రంగంలో ఏరియేటర్లు నడిపేందుకు డీజిల్ అందక రొయ్యలు, చేపల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ తీవ్రమైన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఒక సమగ్ర సమీక్ష కూడా నిర్వహించకుండా, కేవలం మీడియాకు లీకులిస్తూ కాలయాపన చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. సరఫరా తగ్గుతుందనే భయంతో ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, యూరియా నుంచి వంట గ్యాస్ వరకు ఇలాగే కృత్రిమ కొరత సృష్టించి చంద్రబాబు లబ్ధి పొందారని, ఇప్పుడు ఆ జాబితాలో పెట్రోల్, డీజిల్‌ను చేర్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, తగిన గుణపాఠం చెబుతారని జగన్ హెచ్చరించారు.

## ఏయూ మహా శతాబ్ది ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు ఛమక్కులు, చమత్కారాలు

### మన మూలాలను మరువద్దు

ప్రసంగంలో వెంకయ్యనాయుడు ప్రధానంగా యువత తమ మూలాలను మర్చిపోకూడదని బలంగా చెప్పారు. “కన్న తల్లిని, జన్మభూమిని, మాతృభాషను, చదువుకున్న విద్యాలయాన్ని, పాఠం చెప్పిన గురువును మర్చిపోయినవాడు మానవుడే కాదు” అని ఆయన ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ తాము ఎక్కడి నుంచి వచ్చామో గుర్తుంచుకొని, ఏ స్థాయికి ఎదిగినా తాము పుట్టిన ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను ఒక సాధారణ పల్లెటూరి నుంచి వీధి బడిలో చదువుకొని, క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావం కారణంగానే దేశ రెండవ అత్యున్నత పదవిని అధిరోహించగలిగానని తన జీవితాన్ని ఉదాహరణగా చూపారు. “ఇష్టపడిన పనిని కష్టపడి చేస్తే నష్టపోయేది లేదు” అనే మంత్రాన్ని యువతకు అందించారు.

### కేఆర్ నాయుడు అంటే సరిపోదు

ఆధునిక పోకడలపై వెంకయ్యనాయుడు తనదైన శైలిలో చురకలు అంటించారు. పాశ్చాత్య ఆహారపు అలవాట్లపై మాట్లాడుతూ, “ఈ పిజ్జాలు, బర్గర్లు మన ఒంటికి పడవు. మన పూర్వీకులు అందించిన వంటకాలు, జీవన శైలినే మనం కొనసాగించాలి” అని హితవు పలికారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరిస్తూ, చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రావడానికి జీవనశైలే కారణమని, యువత వ్యసనాలకు, ముఖ్యంగా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు.

అదేవిధంగా, మహనీయుల పేర్లను, రోడ్ల పేర్లను సంక్షిప్తంగా పిలవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “మహాత్మా గాంధీ రోడ్డును ఎంజీ రోడ్ అని, సర్దార్ పటేల్ రోడ్డును ఎస్పీ రోడ్ అని పిలుస్తున్నారు. ఇంగ్లీష్ వాడు పోతూ పోతూ మనకు ఈ పొట్టి పొట్టి మాటలు అలవాటు చేసిపోయాడు. మన పేర్లను మనం గర్వంగా, పూర్తి పేరుతో పిలవాలి. మీ పేరు కింజరాపు రామ్మోహన్ నాయుడు అయితే, గర్వంగా చెప్పగలగాలి కానీ, కేఆర్ నాయుడు అంటే సందేశం వెళ్లదు” అంటూ తనదైన ఛలోక్తులు విసిరారు.

### మాతృభాష ప్రాముఖ్యతపై ఉద్బోధ

మాతృభాష ఆవశ్యకతను నొక్కి చెబుతూ, “తెలుగు మన కంటి చూపు లాంటిది, ఇంగ్లీష్ కళ్లద్దాల వంటిది. కంటిచూపు బాగుంటేనే కళ్లద్దాలు పనిచేస్తాయి. కంటి చూపే లేకపోతే నువ్వు ఏ రేబాన్ గ్లాస్ పెట్టుకున్నా ప్రయోజనం ఉండదు” అని అద్భుతంగా పోల్చారు. “ఫస్ట్ మదర్ టంగ్, తర్వాత బ్రదర్ టంగ్, లేటర్ ఎనీ అదర్ టంగ్” అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అన్ని భాషలు నేర్చుకోవాలి, కానీ మాతృభాషను ఎన్నటికీ విస్మరించకూడదని స్పష్టం చేశారు.

### పరిశోధనలకు పెద్దపీట వేయాలి

పరిశోధనల తీరుపై వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశోధనలు కేవలం థీసిస్ పేపర్లకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా జరగాలని ఉద్ఘాటించారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 40వ స్థానంలో ఉన్నా, విద్యార్థుల్లో పేటెంట్లపై అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్యూర్ సైన్సెస్‌పై ఆసక్తి తగ్గి, మౌలిక విజ్ఞానాన్ని విస్మరిస్తున్నామని, ఈ పరిస్థితిలో మార్పు రావాలని హెచ్చరించారు. స్థానిక అవసరాలే కాకుండా ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపించే స్థాయికి మనం ఎదగాలని పిలుపునిచ్చారు.

తన ప్రసంగం ఆరంభంలో వెంకయ్యనాయుడు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడిన సర్ సీఆర్ రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులతో పాటు, భూరి విరాళాలిచ్చిన జైపూర్, విజయనగరం, బొబ్బిలి, పిఠాపురం సంస్థానాధీశులను వెంకయ్య స్మరించుకున్నారు.





## మహిళల పై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవే పత్రిక స్వేచ్ఛ పేరుతో రాధాకృష్ణ తప్పుడురాతలు

మహిళలకు ఏబీఎన్ రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తరపున
ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన ప్రతినిధి బృందం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 27)

పత్రికా స్వేచ్ఛ పేరుతో ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చెత్త రాతలు రాస్తున్నాడని మహిళలను ఉద్దేశించి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఏమాత్రం సభ్యత సంస్కారాలు ఉంటే తక్షణమే ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలకు క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ స్థానిక డి.వై. ఎస్. పి ని డివిజనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో గతంలో కలసి ఏబీఎన్ రాధాకృష్ణ పై కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదును చేసి ఉన్నారు. అయితే ఈ ఫిర్యాదు పై ఇంతవరకు కందుకూరు పట్టణ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం ప్రకాశం జిల్లా ఎస్పీని ఒంగోలు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం డీఎస్పీ శ్రీనివాసరావు గారిని కలిసి మహిళల పట్ల చులకన భావంతో వ్యవహరించిన రాధాకృష్ణపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధి బృందంలో జిల్లా అధికార ప్రతినిధులు ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, రాష్ట్ర ప్రచార విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్ కు మీ ఫిర్యాదు కాపీని పంపిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గారిని కలిసి మాట్లాడాలని తెలపటం జరిగింది.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

28.04.26 మంగళవారం


# 6 కేంద్రాలలో నీట్ పరీక్ష

## జిల్లాలో పకడ్బందీగా నిర్వహణకు ఏర్పాట్లు

## అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 27)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. మే 3వ తేదీన జరిగే ఈ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంపై సోమవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, నవోదయ విద్యాలయం, డిఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల, పివిఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలలో ఈ పరీక్షలు జరుగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 1728 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కేంద్రాలలో విద్యుత్, పారిశుధ్యము, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు ప్రాథమిక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్సులను అందుబాటులో ఉంచాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, సమీపంలో జిరాక్స్ షాపులను మూయించాలని చెప్పారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను చేయటంలో నిర్లక్ష్యం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్వైజర్ ఫణికుమార్, మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు సువార్త, పరీక్షల కోఆర్డినేటర్ రాజేష్, పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్, ఈ కేంద్రాలకు నోడల్ అధికారులుగా ఉన్న తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం

## అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)**

ఒంగోలు నగరంలో కోర్ట్ సెంటర్ రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ అధికారులు, జిల్లా కోర్ట్ పిపి, బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సోమవారం పరిశీలించారు. కోర్ట్ సెంటర్ రోడ్డు నందు రూ.1.20 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు పరిశీలించారు. కోర్టు లోపల క్యాంటిన్, ఎస్‌బిఐ బ్యాంక్, అసోసియేషన్ కార్యాలయం వారం రోజుల్లో ఖాళీ చేయాలని తెలియజేసారు. రోడ్డు విస్తరణకు దయచేసి మీ అందరూ సహకారం అందించాలని బార్ అసోసియేషన్ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇప్పటకే 6 నెలలు గడిచినా విస్తరణ పనులు ముందుకు సాగకపోవడం పై మున్సిపల్ అధికారుల పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలు మెచ్చేలా పనులు చేసినప్పుడే ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరువస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయాలని వారికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని, నిర్లక్ష్యం, అవినీతికి చోటులేకుండా సకాలంలో అభివృద్ధిపనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని దామచర్ల అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ట్ పిపి అజయ్ బాబు, అడ్వకేట్ బొడ్డు భాస్కర్, కమీషనర్ రాంభూలరెడ్డి, ఏసయ్య, విద్యుత్ అధికారి హరిబాబు, నగర టీడీపీ అధ్యక్షులు బండారు మదన్, టీడీపీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 27)



మార్కాపురం పట్టణం, మండలంలోని తదితర చోట్ల ఉన్న పెట్రోల్ బంకులను సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కాపురం పట్టణంలోని రెండు చోట్ల, అదే విధంగా మండలంలోని చింతకుంట, పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రాం ఉన్న పెట్రోల్ బంకులను తనిఖీ చేసి స్టాక్ వివరాలు ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించారు. తగినంత స్టాకు ఉన్నా కూడా పెట్రోల్ బంకులు మూత వేస్తున్నారని ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదు అన్నారు. సర్వరాలను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు తగిన మోతాదులో పెట్రోల్ అందజేయాలని సూచించారు. ఎలాంటి స్థితిలో కూడా నో స్టాక్ బోర్డులు పెట్టొద్దని పెట్రోల్ బంకుల సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డీఎస్పీ నాగరాజు, ఇతర సిబ్బంది ఉన్నారు.


# జిల్లాలో ఏసీబీ దాడి





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 27)**

రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డ విషయం సోమవారం వెలుగచూసింది. ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రెవెన్యూ ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఇమామ్ రూ.25 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. బాధితుడు చిన్నగంజాం మండలం కొత్తపేటకు చెందిన దేవరకొండ నాగేంద్రం ఇంటి పన్ను పేరు మార్పు కోసం రూ.60 వేలు అడిగారని, దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. సోమవారం సూర్యలంక రోడ్డులోని ఓ టీ స్టాల్ వద్ద నగదు లావాదేవీలు జరుగుతున్న క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విషయం తెలిసిన వెంటనే బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏ సిబ్బంది తమ సీట్లలో లేకుండా పరారయ్యారు.





# నిలిచిన ఉపాధి హామీ పనులు

**గతేడాదిలో ఈ పంచాయతీలో**
**100 రోజుల పని పూర్తి చేసిన కుటుంబాలు 'సున్నా'**
**పనులు జరగకపోవడానికి కారణం ఎవరు?**
**పనులు లేక ఖాళీగా ఉన్న ఉపాధి కూలీలు**
**స్పందించని అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 27)**

వేసవికాలంలో పనులు లేక ఖాళీగా ఉంటున్న పేదవారికి ఉపాధి హామీ పథకం ఒక వరంలా భావిస్తారు. అయితే మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలంలో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాలో ముందువరుసలో పోటీపడి నిలిచిన ఈ మండలం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పనలో పూర్తిగా వెనుకబడింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే, పుల్లలచెరువు పంచాయతీలో సుమారు 2500 జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, ఒక్క కుటుంబం కూడా 100 రోజులు పని పూర్తి చేయకపోవడం గమనార్హం. దీనివల్ల ఉపాధి హామీ పథకం అమలు ఎలా జరుగుతోందో స్పష్టంగా అర్థమవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (తరువాయి 4లో...)

# పెట్రోల్ బంకులలో కలెక్టర్ విస్తృత తనిఖీలు డబ్బాలలో, బల్కుగా ఆయిల్ పోయొద్దు

నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశం





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 27)

డబ్బాలతో వచ్చే వారికి, పెద్ద మొత్తంలో అడిగేవారికి ఆయిల్ పోయవద్దని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ఆయన టంగుటూరు మండలంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న పలు ఆయిల్ బంకులను తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లను పరిశీలించి, వాహనదారులకు ఆయిల్ పోస్తున్న తీరుపై ఆరా తీశారు. ముందుగా బిపిసిఎల్ డిపోను సందర్శించారు. తమ వద్ద ఉన్న నిల్వలు, డిమాండ్ వివరాలను మేనేజర్ ఎల్ విజయ్ కుమార్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. జిల్లాలో తమకు 74 రిటైల్ అవుట్లెట్లు ఉన్నాయని, ఎక్కడా కొరతలేదని, ఇండెంట్ రాగానే సరఫరా చేస్తున్నామని చెప్పారు. అవసరానికి తగినంతగా తమ వద్ద నిలువలు ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం శివపురం, సూరారెడ్డిపాలెంలోని హెచ్పిసిఎల్ బంకులు, ఐఓసీఎల్ అవుట్‌లెట్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగా తమకు డిపోలు లేకపోవడంతో విజయవాడ నుంచి ఆయిల్ వస్తోందని వారు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎప్పటికప్పుడు ఇండెంట్ పంపించి, జాప్యం లేకుండా ఆయిల్ ను బంకులలో అందుబాటులో ఉంచేలా చూడాలని నిర్వాహకులకు చెప్పారు. బల్క్ గా ఆయిల్ పోయవద్దని, డబ్బాలలో కూడా వద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాలను పర్యవేక్షించేందుకు రెవెన్యూ, పోలీసు సిబ్బందిని బంకులలో ఉంచామని, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, తహసిల్దార్ ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

# పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత





# నిలిచిన ఉపాధి హామీ పనులు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం

అయినా పనులు కల్పిస్తారనే ఆశతో ఉపాధి శ్రామికులు ఎదురుచూస్తున్నా, ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. పని కావాలని సంబంధిత అధికారులకు డిమాండ్ ఫారమ్‌లు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం ఉపాధి శ్రామికులకు నిరాశకు గురిచేస్తోంది. ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడమే కారణమా, లేక ఇతర పరిపాలనా లోపాలా అన్నది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పుల్లలచెరువు పంచాయతీలోని ఉపాధి శ్రామికులకు తక్షణమే పనులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# శనగలు చివరి రైతుల వరకు కొనుగోలు రైతుల భాగస్వామ్యంతో వాగుల అభివృద్ధి

వాగుల హద్దులు గుర్తించేలా రెవిన్యూ, డ్రైనేజు, సర్వేయర్లు చర్యలు తీసుకోవాలి

నల్లమడ ఆధునికరణ, గుంటూరు ఛానల్ పొడిగింపుకు భూసేకరణ

ఎన్ఎస్పి అమ్మమూరు కెనాల్ ఆధునికరణ

ఇనాం భూముల సమస్యలు పరిష్కరించండి

మొంతా తుఫాను నిధులు మంజూరు చేయండి

ఎన్ఆర్ఈజీఎస్లో ప్రారంభించిన పనులను పూర్తి చేయించండి

రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టించండి

పర్చూరులో పీజీఆర్ఎస్‌లో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 27)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి వినతిని వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను కోరారు. సోమవారం పర్చూరులోని కొల్ల వెంకటనారాయణ, తులసమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రజల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు ప్రత్యక్షంగా ప్రజల సమస్యలు వినడం మంచి పరిణామమని పేర్కొన్నారు. శనగ రైతుల వద్ద ఇంకా పంట నిల్వలో ఉన్నందున చివరి రైతు వరకు ప్రభుత్వ కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారీగా వివరాలు సేకరించి నివేదిక సమర్పించాలని సూచించారు. మొక్కజొన్న రైతుల సమస్యలను ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించడం జరిగిందని మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. రెవెన్యూ సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రత్యేక దృష్టితో వాటిని పరిష్కరించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు పొలాలకు వెళ్లే మార్గాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా నల్లరేగడి ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. కనీసం 250 లింక్ రోడ్లలో 50 శాతం పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. నాగార్జునసాగర్, కొమ్మమూరు కాలువల నిర్వహణ లోపంతో ఇటీవల తుఫాను ప్రభావానికి కట్టలు దెబ్బతిన్నాయని, రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. చివరి ఎకరా వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ఎస్పీ అమ్మమూరు కాలువ ఆధునికరణ, గుంటూరు ఛానల్ పొడిగింపుకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే నల్లమడ ఆధునికరణ పనులు చేపట్టాలని తెలిపారు. వాగుల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని సూచించారు. వాగుల హద్దులను రెవెన్యూ, డ్రైనేజీ, సర్వే శాఖల ద్వారా గుర్తించి వేసవిలోనే పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. చిన్న వర్షానికే పంటలు మునిగిపోతున్న పరిస్థితిని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. మొంతా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంకా కొన్నిచోట్ల పనులను పూర్తి చేయాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రారంభించిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలని, ఇప్పటికే చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో కలెక్టర్ కృషి అభినందనీయం అని అన్నారు.

**స్వయం సహాయక సంఘాలకు సబ్సిడీ రుణాలు...**

డిఆర్డిఏ డ్వాక్రా ఆధ్వర్యంలో పర్చూరు మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సబ్సిడీపై సుమారు 14 లక్షల విలువ గల పరికరాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు. వీటిలో ఆటో , టెంట్ సామాగ్రి, కెమెరా , తదితర యూనిట్లను అందజేశారు.





# పబ్బతి లక్ష్మి దేవి జ్ఞాపకార్థం మజ్జిగ వితరణ





(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 27)

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం పబ్బతి శివరామ్ తల్లి పబ్బతి లక్ష్మీదేవి వైకుంఠ సమారాధన పురస్కరించుకొని సుమారు 500 మందికి పైగా పారుచారులకు మజ్జిగ వితరణ కార్యక్రమం బాలాజీ గ్రూప్ యండి కేవీ సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, హజరత్, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పబ్బతి లక్ష్మీదేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 27)

పర్చూరు నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన పనులను పూర్తి చేయాలని పర్చూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం పర్చూరు నియోజకవర్గం, పర్చూరు మండల కేంద్రం ప్రవేటు కళ్యాణ్ మండపం నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలసి అర్జీదారులు నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ సర్వతో జిల్లా కేంద్రంలో నిర్వహించే పిఆర్ఎస్ కార్యక్రమాన్ని పర్చూరు నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారం చేయడం సంతోషంగా ఉందన్నారు. కొన్ని అర్జీలు జిల్లా స్థాయి అధికారులు పరిష్కారం చేయలేని వాటికి సంబంధించి నిరంతరం పరిష్కారం కోసం మంచి వాతావరణంలో పర్చూరు నియోజకవర్గంలో నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో రైతులకు సంబంధించి ముఖ్యంగా శనిగలు, మొక్కజొన్న కొనుగోలుకు సంబంధించి సమస్యను జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి గారితో చర్చించి సమస్యలను పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి సూచించారు. నియోజకవర్గం పరిధిలో ప్రతి గ్రామంలో రైతుల సమస్యలు చాలా వరకు ఉన్నాయని, రైతులు గ్రామాల నుండి వారి పొలాలకు వెళ్లే రోడ్లు వర్షాకాలంలో అయితే చాలా ఇబ్బంది పడవలసిస్తుందని, ఆ రోడ్లకు సంబంధించి పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. గ్రామాల వారిగా 45 కోట్లతో రోడ్లను ఈ సంవత్సరము లో 50 శాతం పనులు పూర్తి చేయాలని చూచించారు. రైతులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పనులు నిలిచిపోయాయని కొమ్మూరు, గుంటూరు కాల్వ పనులను శాశ్వతంగా పరిష్కారం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డ్రైనేజ్ కి సంబంధించి నియోజకవర్గంలో 20 నుండి 25 వరకు ఉన్నాయని,రైతులు అధికారులు కలసి పరిశీలించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని వాగులు అన్నింటిని సర్వే చేయాలన్నారు కొన్ని వాగులను ఉపాధి హామీ ద్వారా చేపట్టిన రోడ్లు పనులకు బిల్లులు అందజేయాలని తెలిపారు నియోజకవర్గ పరిధిలో కొన్ని పనులు మధ్యలోనే ఆగిపోయాయని వాటిని కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు డ్రైన్లను ఈ సమ్మర్ లోనే పూర్తి చేయాలన్నారు. మా ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కారం చేయుట కోసం పర్చూరు కేంద్రం నందు పిజిఆర్ఎస్ నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, సిపిఓ ఏఎస్ రాజు, పి డి లు డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్, గృహ నిర్మాణ సంస్థ, విజయలక్ష్మి, సింగయ్య, పాల్, రాధమాదవి, వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డి యం కరుణశ్రీ, డిసిహెచ్ఎస్ పద్మావతి, డిటిసి పరందామరెడ్డి, జియండిఐసి రామకృష్ణ, డిఎస్ఓ ఆర్ నజీర్ బాషా, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిపిఓ యల్ ప్రభాకర్‌రావు, డిఈఓ శ్రీనివాస్, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు నాగేశ్వరావు, అబ్బులు, యల్‌డియం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు, తహశీల్దార్లు, యంపిడి ఓలు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.






# గుండె వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాహెబ్ పీర్
## డాక్టర్ సాహెబ్ పీర్‌ని సత్కరించిన జర్నలిస్టు రమణ





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 27)
బద్వేల్ పట్టణంలోని విజికే హాస్పిటల్‌లో నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డి సాహెబ్‌పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేకూర్చింది. ఈ సందర్భంగా గుండె వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన గుండె కోసం వారు ప్రజలకు తెలియజేశారు.

గుండె ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
ఉప్పు, నూనె వాడకాన్ని తగ్గించాలి. పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు మరియు పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. జంక్ ఫుడ్, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నుండి 40 నిమిషాల పాటు వేగంగా నడవడం యోగా లేదా ప్రాణాయామం చేయడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుందన్నారు. రక్తపోటు, మధుమేహం ఉన్నవారు వాటిని ఎప్పటికప్పుడు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటూ అదుపులో ఉంచుకోవాలన్నారు. ఇవి గుండె జబ్బులకు ప్రధాన కారణాలన్నారు. ధూమపానం, మద్యపానం గుండె రక్తనాళాలను దెబ్బతీస్తాయని తెలిపారు. కాబట్టి వీటికి దూరంగా ఉండటం ప్రాణరక్షకమన్నారు. అధిక ఒత్తిడి, ఆందోళన గుండె పై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. తగినంత నిద్ర, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. 40 ఏళ్లు పైబడిన వారు కనీసం ఏడాదికి ఒకసారి ప్రాథమిక గుండె పరీక్షలు ఈసీజీ, 2 ఈకో వంటివి చేయించుకోవడం మంచిదన్నారు. గుండెల్లో మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఎడమ చేతికి పాకే నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలన్నారు. బద్వేల్ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలను చేరువ చేసేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయో అనంతరం బద్వేలు పట్టణంలో అనేక సంవత్సరాలుగా చలేంద్రానికి సహకరిస్తున్న డాక్టర్ సాహెబ్ పేరున చలివేంద్రం నిర్వాహకులు రమణ సీపీ నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పద్ధతి చంద్రశేఖర్‌లను శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో పెట్రోల్, డీజిల్‌కు ఎటువంటి కొరత లేదు

### ప్రజలు ఆందోళన చెందవద్దు
### చీమకుర్తి, ఒంగోలులలో పెట్రోల్ బంక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
### బ్లాక్ మార్కెట్‌లో అమ్మిన, అసత్య ప్రచారాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవు
### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)
ప్రకాశం, మార్కాపురం జిల్లాలలో పెట్రోల్, డీజిల్‌కు ఎటువంటి కొరత లేదని, ప్రజలు, రైతులు, వాహనదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. పెట్రోల్, డీజిల్ బంకుల వద్ద క్యూ లైన్లలో ప్రజలు నిలబడుతున్నారనే నేపథ్యంలో చీమకుర్తి పట్టణంలోని జియో, హిందుస్థాన్, ఒంగోలులోని మంగమూరు రోడ్ లోని నయారా, భారత పెట్రోలియం తదితర పెట్రోల్ బంక్‌లను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పెట్రోల్, డిజిల్ తమ వాహనంలో నింపుకునేందుకు వచ్చిన వారితో జిల్లా ఎస్పీ మాట్లాడి పెట్రోల్, డిజిల్ కొరత లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తనిఖీలలో భాగంగా బంక్‌లలో ఉన్న ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులు, విక్రయ విధానాలపై అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి, పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ఎటువంటి అంతరాయం లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే బంకు నిర్వాహకులు ఇంధనాన్ని కేవలం వాహనాలకు మాత్రమే నింపాలని, క్యాన్‌లలో నింపరాదని ఆదేశించారు. క్యాన్‌లలో నింపడం వలన బ్లాక్ మార్కెట్‌కు తరలించే అవకాశం ఉందని, అందువల్ల ఈ విధానాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇంధన విక్రయాలను నిలిపివేసినా, బ్లాక్ మార్కెట్ పాల్పడినా, లేదా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించినా, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని, తమ అవసరానికి అనుగుణంగా మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. భయాందోళనతో అధిక పరిమాణంలో పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచడం అగ్ని ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద పోలీసు అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని, పెట్రోల్ బంక్‌ల వద్ద సిబ్బందిని నియమించటం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తాలూకా ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, చీమకుర్తి ఎస్ఐ సంపత్, సిబ్బంది ఉన్నారు.







# అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకోండి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 27)
వినుకొండ నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరగడానికి వీలు లేదని, అనుమతులు లేకుండా అనధికారికంగా అక్రమ మైనింగ్ జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా ను ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ కృత్రిమ నియంత్రలో భాగంగా వినుకొండకు వచ్చిన జెసి సంజనా సిన్హా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ను కలిసి చర్చించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. అక్రమ మైనింగ్ పై రెవిన్యూ పోలీస్ మైనింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ జీవి ఆదేశించారు. నియోజకవర్గంలో జరిగే ప్రజా ప్రయోజనాల అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి, ఇసుక సరఫరాకు సంబంధించిన అనుమతులు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినుకొండలో అక్రమ వెంచర్లకు వెళుతున్న మట్టి తరలింపు అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన జెసి సంజనా సిన్హా మాట్లాడుతూ అక్రమంగా మైనింగ్ పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రమ మైనింగ్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలతో పాటు ఫైన్లు వేయటం జరుగుతుందని హెచ్చరించారు.



డీజిల్, పెట్రోలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా జెసి సంజనా సిన్హా సోమవారం వినుకొండ పెట్రోలు బంకులను సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జెసి సంజనా సిన్హా విలేకరులతో మాట్లాడారు. పెట్రోల్ డీజిల్ కొరత విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ జీవి ఆదేశించారు. ఈ సందర్భంగా జెసి సంజనా సిన్హా మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ కొరత లేదని, డీలర్లు, కంపెనీ ఆఫీసర్లు కృత్రిమంగా సృష్టించాలని దీనిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందరాదని, పెట్రోల్ డీజిల్ యధావిధిగా అందుబాటులో ఉంటుందని, అందుకు జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని జెసి తెలిపారు.

# వైభవంగా వాసవి మాత అమ్మవారికి వడిబియ్యం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 27)
బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సోమవారం ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ శ్రీనివాసులు, పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి వివిధ



రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అలాగే రాత్రి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి వడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి సుంకు రామకృష్ణ సతీమణి వాసవి, పెసల సురేష్ సతీమణి సుజాత, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య సతీమణి అరుణ, చిన్ని శివ శ్రీనివాసులు సతీమణి లక్ష్మీదేవి, బొమ్మిడాల శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి, సగల మురళీకృష్ణ సతీమణి శ్రీదేవిని ఎచ్చినమెట్ల రాజా చెల్లెలు వాసవి, సింగంశెట్టి శ్రీనివాసులు సతీమణి కోటేశ్వరి, జూటూరు సుదర్శన్ సతీమణి లక్ష్మి, కనిశెట్టి రాధాకృష్ణ సతీమణి అపూర్వ, కనిశెట్టి మురళి, కనిశెట్టి శివ శంకర ప్రసాద్ సతీమణి నాగ కీర్తన, కొలిశెట్టి వెంకట రమణయ్య సతీమణి సుబ్బరత్నమ్మ, తెలనాగుల వెంకటరాజ ప్రసాదరావు సతీమణి రాజ్యలక్ష్మి, తిరునామల కిషోర్ బాబు సతీమణి నాగమణి, యాదాల జయసింహరాజు సతీమణి, కుటుంబ సభ్యులు వాసవి మాత అమ్మవారి సన్నిధిలో వడిబియ్యం కార్యక్రమం అనంతరం ప్రత్యేక అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)
గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోమాతను బ్రతకనివ్వాలి అని విశ్వహిందూ పరిషత్, గో సంఘ నాయకులు చెన్నకేశవ స్వామి వారి దేవాలయం వద్ద నుండి ఏనుగు చెట్టు మీదగా కలెక్టర్ ఆఫీస్ వరకు గోవులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రులకు వినతిపత్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో గోసేవ మాతృ మూర్తులు, విశ్వహిందూ పరిషత్ వివిధ క్షేత్ర శాఖల వారు కమ్మిశెట్టి లక్ష్మీ, రాయని నాగవర్ధని, విశ్వహిందూ పరిషత్ ఈమని బలరాము, గడ్డం శ్రీనివాసరావు, సీతారామయ్య , కొరాది ఠాగూర్, మణికంఠ, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, పసుమర్తి వెంకటేశ్వర్లు, హరిబాబు, వెన్నెల సుబ్బారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, అమర సింహం, మధు యాదవ్, మాతృమూర్తులు పాల్గొన్నారు.

# భైరవకోన ఆలయానికి వాటర్ ఫ్రిజ్ అందించిన ఎంపిటిసి ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఏప్రిల్ 27)
ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, కాపు యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తన జన్మదిన కానుకగా ఆలయానికి వాటర్ ఫ్రిజ్ బహుకరించారు.

# పెట్రోల్ కొరత లేదు అందోళన వద్దు డిప్యూటీ కలెక్టర్ లవన్న





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 27)
డీజిల్, పెట్రోల్ కొరత లేదని సరఫరాలో వచ్చిన చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతున్నాయని, ఇంధనానికి ఎలాంటి లోటు లేదని డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న అన్నారు. సోమవారం రాత్రికి మండలంలోని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ పెట్రోల్ బంకులోకి డీజిల్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఆందోళన అవసరం లేదని తెలిపారు. సోమవారం ఆయిన తహశీల్దార్ జె ప్రభాకరరావు, రెవెన్యూ అధికారులతో కలసి హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ బంకులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బంకు ఎస్‌ఓలతో మాట్లాడి పెట్రోల్, డిజీల్ సరఫరా పై అరా తీసారు. పెట్రోల్, డీజిల్ కొరత సృష్టించి వినియోగదారులకు అసౌకర్యం కలిగించవద్దని వారికి సూచించారు.

**అధిక ధరకు బ్లాక్‌లో డీజిల్ అమ్మకాలు**

మండలంలో పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు క్రమంగా నిండుకుంటున్న నేపథ్యంలో బ్లాక్ మార్కెట్ లో డీజిల్ 150 రూపాయలకు చేరువైంది. బ్లాక్ మార్కెట్ వ్యాపారులతో బంకుల యాజమానులు గుట్టుగా ఒప్పందం చేసుకున్నారని అందుకే ముందుగా వారు డీజిల్ నిల్వ చేసుకోని అధనంగా అమ్మాకాలు సాగిస్తూన్నారని వాహనదారులను ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే పరిస్థితులు కోనసాగితే రవాణా వ్యవస్థ, ఆక్వా రంగం తీవ్ర కుదుపులోను కానుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకనైన కృత్రిమ కొరతకు అధికారులు చేక్ పెట్టాలని వారు కోరుతున్నారు.

# రెవిన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 27)
ప్రజా సమస్యల పరిష్కారక వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించడానికి రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచే యాలనిఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ట్రీ ఓపెన్ కాకుండా సానుకూలంగా పరిష్కరించడం తీసుకోవాలి అధికారులకు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల తృప్తి మేరకు సమస్యలను పరిష్కరించాలని ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి అర్జీలుదారు లతో మర్యాదగావ్యవ హరించాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 168 అర్జునులు



వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూ సంబంధించిన 112, ఇతర సమస్యలపై 56 అర్జీలు వచ్చినట్లు వివరించారు. అదే విధంగా జిల్లాలో జరుగుతున్న జనాభా గణాంకాలు, ప్రభుత్వ పథకాలకి సంబంధించిన పెర్ఫార్మెన్స్ ఇండికేట ర్స్ పై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రీ సర్వే కార్యక్రమాలు వేగంతో చేపట్టాలని అధికారులను



కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులు మాత్రమే హాజరు కావాలని క్రింది స్థాయి అధికారులకు హాజరు కాకూడదనిఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్‌డిఓలు ప్రభాకర్, శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంధన కొరత లేదు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 27)
జిల్లాలో ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత పై వస్తున్న వార్తల నేపథ్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలసి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత పై సోషల్ మీడియాలో రావడం వలన ప్రజలు ఆందోళన చెంది పెట్రోల్, డీజిల్ దొరకదేమో అన్న ఆలోచనతో బల్క్ గా తీసుకువెళ్ళడంతో ఈపరిస్థితి ఏర్పడటం జరిగిందన్నారు. జిల్లా లో మొత్తం 195 పెట్రోల్ బంకులు వున్నాయని, ప్రతి పెట్రోల్ బంక్ వద్ద ఒక కానిస్టేబుల్‌ను, ఒక విఆర్‌ఓను నియమించి పూర్తీ స్థాయిలో ఆ పెట్రోల్ బంక్ పై పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత మండల పరిధిలోని పెట్రోల్ బంక్ లను పర్యవేక్షించేలా సంబంధిత తహసిల్దార్ల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఉదయం నుండి జిల్లాలోని అన్నీ పెట్రోల్ బంక్‌ల సరఫరా, వినియోగం పై డేటాను తెప్పించుకుని మానిటరింగ్ చేయడంతో పాటు కొన్ని పెట్రోల్ బంక్ లను కూడా స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాహనదారులకు ప్రాధాన్యత ఇస్తూ వెహికల్ తో వెళ్ళిన వారికి ఇంధనం కొట్టడం జరుగుతుందన్నారు. క్యాన్ల ద్వారా బల్క్ గా ఇంధనాన్ని తీసుకువెళ్ళడం నిషేదించడం జరిగిందని, బల్క్ గా ఇంధనం కావాల్సిన వారి వివరాలు సేకరించి అవసరం అయిన మేరకు వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని సుమారు 30 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకే ఇంధనం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఎక్కడైనా జిల్లా యంత్రాంగం ఆదేశాలు పాటించని, బల్క్ గా ఇంధనాన్ని అమ్మిన సంబంధిత పెట్రోల్ బంక్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు.

# వాసవి జయంతి వేడుకల్లో వినూత్న సేవ 300 మందికి పైగా ఉచితంగా టోపీల పంపిణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 27)
పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆఓప కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డయ్య సెక్రటరీ సివి నాగేశ్వరరావు, లెక్చరర్ చప్పరపు సుబ్బారావు, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు, పలువురు కమిటీ సభ్యులు వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రస్థాయిలో మండుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలువురు దాతల సహకారంతో సుమారు 300 మందికి పైగా బాటసారులకు, కార్మికులకు ఉచితంగా టోపీలను పంపిణీ చేశారు.

**ఎండల తీవ్రత దృష్ట్యా ముందస్తు జాగ్రత్త:**
అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కెవి సుబ్బారావు తెలిపారు. మండుతున్న ఎండల వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ టోపీలను అందజేయడం జరిగిందని సివి నాగేశ్వరరావు తెలిపారు.

**ప్రజల హర్షం :** ముఖ్యంగా బయట తిరిగే రోజువారీ కూలీలు, తోపుడు బండ్ల వ్యాపారులు, వాహన చోదకులు ఈ టోపీలను అందుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఎండల వేళ ఇటువంటి ఉపయోగకరమైన వస్తువులను అవోప కమిటీ పంపిణీ చేయడం పట్ల స్థానికులు నిర్వాహకులను అభినందించారు. ధర్మం–శీలం–అహింస అనే అమ్మవారి సందేశాన్ని పాటిస్తూ, తోటి వారికి సాయపడాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆవోపా కమిటీ ట్రెజరర్ సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ కొంజేటి సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ విశ్వనాథం శ్రీరాములు, పలువురు కమిటీ సభ్యులు అన్నారు. ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.



# అటవీ భూములను పరిరక్షించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం**






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 27)
నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో అటవీ భూములను పరిరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అటవీ రక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో 42 శాతం అటవీ భూమి కింద ఉందన్నారు. అడవి భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత అటవీశాఖ, రెవిన్యూ సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వ భూములను ల్యాండ్ బ్యాంకులుగా గుర్తించి ప్రాజెక్టులకు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ, రెవిన్యూ శాఖల మధ్యలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. వచ్చే సమావేశం నాటికి 1500 ఎకరాలను ల్యాండ్ బ్యాంక్ గా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఒంగోలు డిఎఫ్ఓ వినోద్ కుమార్, మార్కాపురం, గిద్దలూరు డిడిపిటిలు అబ్దుల్ రవుఫ్, నిషా కుమారి, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, శివరామిరెడ్డి, అటవీశాఖ సిబ్బంది, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలి

**ఎండోమెంట్ అధికారికి వినతి**



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఏప్రిల్ 27)
ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలని చాపాడు మండలం, పల్లవోలు, గ్రామ నివాసి దోనాది విద్యాసాగర్ మైదుకూరు ఎండోమెంట్ అధికారికి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లవోలు గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలని కొందరు గుడిని ఆక్రమించు కోవాలనే దురుద్దేశంతో ఆక్రమణ చేస్తున్నారని అక్కడ పూర్వం నుండి ఉన్న రాకపోకలకు సంబంధించిన కొందరు కావాల్సిందిగా రాకపోకలను ఆక్రమణ చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే స్పందించి కొలతలు వేసి హద్దులను ఏర్పాటు చేయాలని ఆక్రమణకు గురికాకుండా చట్టప్రకారంగా తగిన చర్యలను చేపట్టాలని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని అన్యక్రాంతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడిని కాపాడిన 'కిమ్స్' వైద్యులు

## 14 ఏళ్ల బాలుడిని ఢీకొట్టిన ఆటో

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

14 ఏళ్ల బాలుడిని ఆటో ఢీకొట్టిన ఘటనలో బాలుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో కిమ్స్ ఆసుపత్రికి తరలించబడ్డాడు. అక్కడి వైద్యులు పరిశీలించగా, బాలుడి శరీరంలోని అనేక భాగాల్లో తీవ్రమైన గాయాలు ఉన్నట్లు గుర్తించారు. బాలుడికి పలు శాస్త్ర చికిత్సలు నిర్వహించి కిమ్స్ వైద్యులు కాపాడారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గాస్ట్రో సర్జన్ డా. పెరుమాళ్ల కార్తిక్ బాబు మాట్లాడుతూ బాలుడి పొట్టలో ప్రేగులు చిట్లిపోవడంతో పాటు నరాలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. అంతర్గత రక్తస్రావం కారణంగా సుమారు ఒక లీటర్ రక్తం పొట్టలో చేరినట్లు వెల్లడించారు. డాక్టర్ కార్తీక్ బాబు, అనస్తీషియా నిపుణురాలు డాక్టర్ జ్యోత్స్నతో కూడిన వైద్య బృందం అర్ధరాత్రి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి, ప్రేగులు, నరాలను సరిచేసి బాలుడి కాపాడారన్నారు. ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ ఐవి రెడ్డి బాలుడి రెండు భుజాల (హ్యూమరస్) ఎముకలు విరిగినందున చికిత్స చేసి సరిచేశామన్నారు. అలాగే ప్రక్కటి ఎముకలు, కాలర్ బోన్ (క్లావికల్) విరుగుడు గాయాలకు చికిత్స అందించామన్నారు. ప్రమాదం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతినడం, లోపల మలినాలు చేరడం వల్ల పుల్మనాలజిస్ట్ డాక్టర్ శరత్ పవన్ బ్రోంకోస్కోపీ విధానంలో శ్వాసనాళాలను శుభ్రపరిచి ఊపిరితిత్తులను శుద్ధి చేశారన్నారు. వెన్నుపూస విరుగుడు గాయానికి డాక్టర్ జగదీష్ కుమార్ చికిత్స అందించారన్నారు. శస్త్రచికిత్స అనంతరం బాలుడికి వెంటిలేటర్, ట్రాకియోస్టమీ ద్వారా శ్వాస సహాయం అందించామన్నారు. ఐసీయూ వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఐసీయూ బృందం 20 రోజుల పాటు నిరంతరం శ్రమించి బాలుడికి అన్ని రకాల క్రిటికల్ కేర్ చికిత్స అందించింది. ఇలాంటి ప్రాణాపాయ పరిస్థితి నుండి, ఇన్ని అవయవాలు దెబ్బతిన్న తర్వాత కోలుకోవడం చాలా అరుదు, క్లిష్టమైన విషయన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితి నుంచి బాలుడిని కాపాడిన వైద్య బృందాన్ని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కే అంకిరెడ్డి, ఆర్‌సిఓఓ డాక్టర్ వి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ కిమ్స్ గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ బి అద్విక్ మాట్లాడుతూ ఇలాంటి వైద్యాసేవలు అందించడంలో తమ వైద్య బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.




# జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి టి రాజ్యలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

దేశ అత్యున్నత న్యాయస్థానం వారి ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మే 9వ తేదీన ప్రకాశం జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి టి రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని రకాల సివిల్ కేసులు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు, మోటారు వాహన ప్రమాద సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఇరు వర్గాల ఆమోదంతో పరిష్కరించబడతాయని ఈ అవకాశాన్ని కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ఈ యొక్క కేసులు పరిష్కారం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రీ లిటిగేషన్ స్థాయిలో కేసులను పరిష్కరించుకోవచ్చని ఈ అవకాశాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు మండల న్యాయ సేవ అధికారి కమిటీల ద్వారా పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడిన అన్ని సివిల్ కేసుల్లో కట్టిన కోర్టు ఫీజును తిరిగి కక్ష దారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా కేసుల పరిష్కారం కోసం అన్ని న్యాయస్థానాలలో న్యాయమూర్తుల మరియు న్యాయవాదుల ఆధ్వర్యంలో బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# సీఐ అల్తాఫ్ హుస్సేన్‌ను కలసిన శాసనాల, మాలపాటి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 27)

జిల్లా కేంద్రమైన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె అల్తాఫ్ హుస్సేన్ ను సోమవారం ఉదయం సర్కిల్ కార్యాలయంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ని కలసి అభినందనలు తెలియజేసిన వారిలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కెజి నరసింహం, తదితరులు ఉన్నారు.

# కాలపరిమితిలోపు ఫిర్యాదులు పరిష్కరించాలి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 57 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)




జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు పరిష్కారం అందించాలనే లక్ష్యంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను సమర్పించి, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారియొక్క సమస్యలను వివరించారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యల వివరాలను తెలుసుకొని, చట్టపరమైన విధానంలో త్వరితగతిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అందిన ఫిర్యాదుల పై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. "మీకోసం" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల విషయంలో ఎలాంటి అలసత్వం చూపకుండా, నిర్ణీత గడువులోనే పరిష్కారం అందించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ యం శేషగిరిరావు, గుడ్లూరు సీఐ డి నరేష్ కుమార్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.




# పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 27)

రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గంలోని పలు పెట్రోల్ బంకులను ఆయన వ్యక్తిగతంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడటానికి కూటమి ప్రభుత్వ అసమర్థతే కారణమని ఎమ్మెల్యే విమర్శించారు. సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉన్న వాహనదారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. యర్రగొండపాలెం లాంటి ప్రాంతాల్లో రైతులు, రోజు వారీ కూలీలు తమ వాహనాలకు ఇంధనం లేక పనులు ఆగిపోతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో అత్యవసర వస్తువులైన పెట్రోల్, డీజిల్ దొరకని పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# 30 రోజుల్లో గిరి ప్రదక్షణ రోడ్డు పూర్తి ఘాట్ రోడ్డుకు 4 కోట్లు నిధులు, వారంలో పనులు ప్రారంభం

## శరవేగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులు

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 27)

వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి కొండచుట్టు జరుగుతున్న గిరి ప్రతిక్షణం రోడ్డు నిర్మాణం పనులను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సోమవారం పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ రోడ్డు 1.80 కోట్లతో నిర్మాణం పనులను రెండు నెలలుగా శరవేగంగా చేపట్టడం జరిగిందన్నారు. మరో నెల రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు గిరిప్రదక్షిణ రోడ్డు నిర్మాణం నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. మెట్ల మార్గాన్ని తొలగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ నిర్మాణం, గిరిప్రదక్షిణ రోడ్డు, ఘాట్ రోడ్డు నిర్మాణం తమ హయాంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు 4 కోట్లు నిధులు కేటాయించారని, మరో వారం రోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందన్న. శ్వేతా యుగం నాటి చారిత్రక చరిత్ర కలిగిన వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పురం నిర్మాణం, ఘాట్ రోడ్, గిరి ప్రదర్శన రోడ్డును పూర్తి చేసి ఆధ్యాత్మికంగా ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పట్టపగలే ఇంట్లో చోరీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 27)
మండలంలోని పరుచూరివారిపాలెం జగనన్న కాలనీలో శుక్రవారం ఒక ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. ఇంటి యజమాని అవసర నిమిత్తం బయటికి వెళ్లి ఉదయం 10 గంటలకు తిరిగి వచ్చారు. తలుపులు తెరిచి ఉండగా ఇంట్లోకి వెళ్లి చూస్తే బట్టలన్నీ చిందరవందరగా పడి ఉన్నాయని, నిత్యవసర వస్తువులు అపహరణకు గురయ్యాయని బాదితుని ఫిర్యాదు మేరకు పొన్నలూరు ఎస్సై సత్యనారాయణకు సమాచారం అందించడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంట్లో చొరబడిన దొంగ కే మనోహర్ ను సత్యనారాయణ తన సిబ్బందితో ఎంతో చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా దొంగతనంకి పాల్పడినట్లయితే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు బయటికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఎండి రాధాకృష్ణ పై కేసు నమోదు చేయకపోవడం శోచనీయం

### డిఎస్పీ కి వినతి పత్రం అందజేసిన వైసీపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 27)
ఈ మధ్య కాలంలో ఆంధ్రజ్యోతి దినపత్రికలో, ఏబీఎన్ టీవీ చానల్‌లో ఆర్‌కె కొత్త పలుకు ప్రసారమైంది. ఇందులో వైఎస్సార్ సీపీ నాయకులను ఉద్దేశించి ఎండి వేమూరి రాధాకృష్ణ కుసంస్కారంగా రోత భాషతో మాట్లాడారు. అతని పై చర్యలకు డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి పోలీస్ స్టేషన్లలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే, ఇంఛార్జిలు, నాయకులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులపై ఇంతవరకూ కేసు నమోదు చేయకుండా ఉండటంతో సోమవారం వై పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి ఇంచార్జి అన్నా రాంబాబు, కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దల నారాయణయాదవ్ డిఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ కొరతను నివారించలేని కూటమి ప్రభుత్వం

**పెట్రోల్, డీజిల్ కొరతలేదని బుకాయించడం కూటమినేతలకు తగదు**
**ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా**

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 27)
రాష్ట్రంలో దేశంలోని ఎక్కడలేని విధంగా పెట్రోల్ డీజిల్ కొరతతో ప్రజల అల్లాడుతుంటే రాష్ట్రంలో ఎక్కడ డీజిల్ పెట్రోల్ కొరత లేదని కోటిని నేతలు బుకాయించడం సమంజసం కాదని నేడు మార్కాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్వలి, ఏపీసీసీ అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా కూటమినేతలను తీవ్రంగా విమర్శించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని అన్ని పెట్రోల్, డీజిల్ బంకుల, గ్యాస్ ఏజెన్సీలు ముందు ప్రజలు పడిగాపులు కాస్తున్నారని, కూటమినేతలకి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు వెతలు కనపడటం లేదని వాళ్ళు తీవ్రంగా విమర్శించారు. డీజిల్ పెట్రోల్ కొరత తీర్చలేని కూటమి నేతలు రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరిస్తారని వారి ఎద్దేవ చేశారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్ డీజిల్ ను సరిపోయినంతగా సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఒకసారి పెట్రోల్ బంకులను, గ్యాస్ ఏజెన్సీలను సందర్శిస్తే బార్లు తీరి ఉన్న వాహనాలు, వినియోగదారుల వెతలు అర్థమవుతాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు వెళ్ళివేయడం మానుకుని డీజిల్, పెట్రోలు, గ్యాస్ సరిపడేంత ప్రజలకు అందించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ అలీ, మార్కాపురం పట్టణ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి జీవయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, గుంటూరు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఖలీల్, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, షేక్ ఖాసిం, కే సామ్యూల్, షేక్ అల్తాఫ్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పలువురు కాంగ్రెస్లో చేరిక**

మార్కాపూర్ నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం తర్లపాడు మండలాలకు చెందిన దాదాపు 10 కుటుంబాలు జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. షేక్ మహబూబ్ సుభాని, జీవయ్య, షేక్ ఖాసిం పీరా, షేక్ యాసిన్, కాలేశా, మహబూబ్ పిర,ఎ. నాగరాజు, ఏసోబు, తదితరులు పార్టీలో చేరారు.

# ప్రపంచ ఛాంపియన్షిప్ గోల్డ్ మెడల్ సాధించిన శ్యామలకు సత్కారం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 27)
ఇటీవల థాయిలాండ్‌లో జరిగిన పరుగు పోటీలలో ప్రపంచ శాంపియన్షిప్ గోల్డ్ మెడల్ సాధించిన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల పి డి డోలా శ్యామలని సోమవారం మార్కాపూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనా భాను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులు వెన్న నారాయణరెడ్డి, వీరాంజనేయులు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రెండో రోజు కొనసాగిన ఆయిల్ కష్టాలు పెట్రోల్, డీజిల్ కోసం బారులు తీరిన ప్రజలు

**ఆయిల్ కొరత లేదంటున్న జిల్లా అధికారులు**
**అందుకు విరుద్ధంగా వాస్తవ పరిస్థితులు**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 27)
జిల్లాలో ఆయిల్ కష్టాలు రెండో రోజు కూడా కొనసాగాయి. పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు వాహనాలతో పెట్రోల్ బంకుల వద్ద భారీగా బారులు తీరారు. మరోవైపు జిల్లా అధికారులు మాత్రం జిల్లాలో ఎటువంటి పెట్రోల్, డీజిల్ కొరత లేవని వాయిస్ మెసేజ్ ల ద్వారా ప్రకటనలు చేస్తున్నారు. అయితే వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో వేకువ జాము నుండే ప్రజలు తమ వాహనాలతో వచ్చి బారులు తీరుతున్నారు. ఎక్కువగా వాహనదారులు వీలైనంత ఆయిల్ ట్యాంకులను పూర్తి గా నింపుకుంటున్నారు. అయితే ఇప్పటికే కొన్ని గ్రామీణ ప్రాంతాలలో, మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో కూడా పెట్రోల్ బంకులు పూర్తిస్థాయిలో పనిచేయటం లేదు. చాలా చోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఆయిల్ రేషనైజేషన్ చేసే అమ్ముతున్నారు. అయితే కష్టాలు ఎన్ని రోజులలో తీరుతుందో చెప్పే దిక్కు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ప్రజల ఆయిల్ కష్టాలు తీర్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.









## పెట్రోలు బంకుల తనిఖీలు






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 27)
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉలవపాడు తహశీల్దార్ ఏవి రవిశంకర్, ఎస్ఐ సుబ్బారావు సోమవారం మండల పరిధిలోని అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు పెట్రోల్ బంక్ యాజమాన్యం ఎప్పటికప్పుడు తెలియపరచాలన్నారు. అలాగే ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పెట్రోల్ బంకుల వద్ద డ్యూటీ వేసిన విఆర్‌ఓలు, విఆర్‌ఎలు తప్పనిసరిగా పెట్రోల్ బంకుల వద్ద ఉండి స్టాక్ వివరాలు తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఆదేశించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com